


# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శనివారం 21, సెప్టెంబర్ 2024 పేజీలు: 04


# రెండేళ్లలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాక్ కెనాల్ సొరంగం పనులు

# పూర్తి చేస్తాం

- ముంపునకు గురైన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అతి త్వరలో విడుదల చేస్తా..
- ఎస్ఎల్బిసి ముప్పు బాధితులకు పునరావాసం కల్పిస్తాం..
- పదేండ్ల పాలనలో కేసీఆర్ నిర్లక్ష్యం వల్లనే రూ.1000కోట్లతో పూర్తి కావలసిన ప్రాజెక్ట్ రూ.4000 కోట్లకు చేయవలసి వస్తుంది..
- ఫలితంగా బీఆర్ఎస్ పాలనలో నష్టపోయిన రైతులు: భట్టి విక్రమార్క(ఉప ముఖ్యమంత్రి)



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి, ఆర్.భరత్)–సెప్టెంబర్ 20:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఎస్ఎల్బిసి ప్రాజెక్టు కు నెలవారిగా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం అయన రాష్ట్ర నీటిపారుదల శాఖ మిగతా 2లో..





## దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ

- హాజరైన వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ..
- సభకు హాజరుకావాలని, టీపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ కు ఆహ్వానం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాను

ఫోకస్ న్యూస్, హైదరాబాద్–సెప్టెంబర్ 20:

దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27న రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్‌ల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాను తెలిపారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దళిత జర్నలిస్టు ఫోరం గౌరవ అధ్యక్షులు మిగతా 2లో..



## అనాధ బాలుడిని ఆదుకోరూ..

### తల్లిదండ్రి లేని బాలుడి గుండెకు బైపాస్ సర్జరీ

- అన్నీ తానై సపర్యలు చేపట్టిన అనాధాశ్రమ నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి
- మందులు, పౌష్టికాహారం అందించేందుకు దాతల వేడుకోలు..





వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తల్లీ తండ్రి లేని ఓ అనాధ బాలుడికి పెద్ద ఆరోగ్య సమస్య వచ్చింది. పుట్టుకతోనే గుండె సంబంధిత జబ్బు ఉన్నప్పటికీ ఆ బాలుడు కాస్త పెద్దగా అయిన తర్వాత బయటపడింది. పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన సలేంద్ర సాగర్ అనే బాలుడికి తన చిన్నతనంలోనే తండ్రి తల్లిని వదిలి పెట్టాడు. ఆ తర్వాత తల్లి కూడా చనిపోయింది. ఈ పరిణామంతో సలేంద్ర సాగర్ ను పోషించేందుకు పెద్దమ్మ, చిన్నమ్మలు, మేనమామలు, ఇతర బందు వర్గాలు ఎవరూ కూడా ముందుకు రాలేదు. ఇదిలా ఉంటే చిట్యాల సమీపంలో ఉన్న చేయూత ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి ఆ బాలుడిని చేరదీసి తన ఆశ్రమంలో పెట్టుకుని వనపర్తిలో ప్రైవేటు పాఠశాలలో విద్యాబోధన చేయిస్తున్నాడు. ప్రస్తుతం 9వ తరగతి మిగతా 2లో..



## నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి

◆ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. రవీంద్రనాథ్ రెడ్డి 81వ జన్మదిన వేడుకలను తన స్వగ్రామమైన కానాయపల్లిలో నూతనంగా నిర్మించిన ఇంటిలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు వేల సంఖ్యలో హాజరై ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కాసేపు ముచ్చటించారు.



## గ్రామ కార్యకర్తలు గ్రామ ప్రజలకు భరోసా

**పెద్ద వంగర, ఫోకస్ ప్రతినిధిసైదులు-సెప్టెంబర్ 20:** అవుతాపురంలో చింత వెంకటమ్మ(70) అకాల మరణం చెందగా ఆ విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది కావున ఆయన మాట్లాడుతూ కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోయిన మీరు ఎలాంటి ఆందోళన చెందుద్దని కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటా అని మనోధర్యాన్ని అందించడం జరిగింది ఇందులో భాగంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బమ్మెరబోయిన రవి.గదేరాజు వెంకటేష్ కమ్మగని ఐలయ్య బెల్లంకొండ సాగర్.తండల సంపత్.మరియు ఓరుగంటి శివ తండాల మహేందర.చింతా అనిల్.చింత భాస్కర్.చింత యాకయ్య.చింత వెంకట సోములు.ఆలేటి సోమల్లు.ఆలేటి ఎల్లయ్య.గదేరాజు రోహిత్. సుధీర్.కోట సురేష్.సాలిడెంది యాకేష్.కొండ అనిల్.మధు గోపాల్.హరిష్.సలిదండి శివరాములు. యకుబ్.చింత భాస్కర్.బాను సాయి. గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాశోజు సోమచారీ తదితరులు పాల్గోన్నారు.

# బీసీల ధర్నా మండల కలెక్టర్ల కార్యాలయాల ముట్టడి

## తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..

**ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:** రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు బీసీ సంఘాల పిలుపుమేరకు ఈరోజు కలెక్టర్ ఆఫీసులో మరియు మండల ఆఫీసులు రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసులను దిగ్బంధము చేసి మెమొరండం సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగాశేరి లింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు బీసీ ఫెడరేషన్ శేరి లింగంపల్లి బిసి సంక్షేమ సంఘం మియాపూర్ బీసీ సంఘం కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాంతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని రాహుల్ గాంధీ సోనియా గాంధీ రేవంత్ రెడ్డి గారు చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు 42% రాబోవు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వాలని కుమార్ మరియు బత్తుల సిద్దేశ్వర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అమరాన్ని నిరాహారదీక్ష చేయడమే కాకుండా అన్ని జిల్లాల్లో మండలాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని సర్పంచ్ నుండి మేయర్ వరకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేయడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో ఎంఆర్ఓ ఆఫీసులో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అదేవిధంగా బడ్జెట్లో మేమెంతో మాకు అంత కేటాయించాలని చట్టసభలలో 50% రిజర్వేషన్ కల్పించుటకు గాని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపిం చాలని మరియు విద్యా వైద్యం ఉపాధి రోటీకప్రా మఖాన్ సిద్ధాంతం ప్రకారం బీసీలకు ఎస్సీ ఎస్టీ పేదలందరికీ బడ్జెట్లో నిధులు కేటాయించి సామాజిక న్యాయం జరిగే విధంగా ఖర్చు చేయాలని కోరడం జరిగింది రాజకీయ సామాజిక న్యాయం ముఖ్యం ఆత్మగౌరవం బీసీలకు కావాలి అందుకుగాను ఈ అగ్రవర్ణాలు అడుక్కుంటే అధికారం ఇవ్వరు అన్ని పార్టీల ఆధిపత్యం వారి చేతుల్లోనే ఉంది అందుకుగాను మేమెంతో మాకు అంత మన ఓటు మనమే వేసుకుందామని బీసీలందరూ ఐకమత్యంతో ఏకమై రాజ్యాధికారం దిశగా ఉద్యమం పోరాటం చేయడం జరుగుతుంది బేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాలకు బీసీ కులాలకు అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పిలుపునిస్తూ అధికారం వచ్చేవరకు మనం విశ్రమించరాదని ఉద్యమమే ఊపిరి పోరాటమే మన లక్ష్యం అధికారమే అంతిమం అని పిలుపునిచ్చారు బేరి రామచంద్ర యాదవ్ బీసీ కులాలన్నీ ఏకం కావాలని మన లక్ష్యం సిద్ధించే వరకు మీతో పాటు నేను ఉంటానని తెలుపుతూ స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేవరకు ఎన్నికలను జరగనివ్వమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు కేటాయించాలని స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ తప్పకుండా ఇవ్వాలని బడ్జెట్ లో 50% బీసీలకు కేటాయించాలని మేము 56% ఉన్నా మాకు 50% నిధులు ఖర్చు చేయడం లేదు ఖర్చు చేయాలని విద్యా ఉద్యోగం మరియు ఉపాధి రంగాల్లో పేదలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. చట్టసభల్లో కూడా మాకు 50% రిజర్వేషన్ కావాలని ఆర్కే సాయన్న పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మియాపూర్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ కార్యదర్శి నరసింహ యాదవ్ శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, యువజన సంఘం అధ్యక్షులు , కే నరసింహ యాదవ్, నెహ్రూ నగర్,ఈశ్వర్ గౌడ్, హరికృష్ణ చారి, బీసీ సంఘాల అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్దలందరు పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ కార్యక్రమం జై బిసి బీసీల ఐక్యత వర్ధిల్లాలి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి వెంటనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని స్లోగన్లతో ఎమ్మార్వో ప్రాంగణం మారు మురిగింది. ఎం ఆర్ ఓ కి మెమోరాండం సమర్పించడంతో విజయవంతం చేయడం జరిగింది.



## అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయాలని కోరిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్ భరత్ సెప్టెంబర్ 20 :** అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వీలైనంత త్వరలో శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన మంత్రులకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు.అలాగే నాగర్ కర్నూల్, నల్లగొండ జిల్లాల సరిహద్దులో ఉన్న మన్నె వారి పల్లి వద్ద ఎస్ ఎల్ బి సి సొరంగ నక్కల గండి ప్రాజెక్టులో ముంపునకు గురైన నాలుగు గ్రామాలకు పూర్తిస్థాయిలో ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ వర్తింప చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధానంగా అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన చేయాలని, నియోజకవర్గంలో అచ్చంపేట మండలంలోని నిర్మించ తలపెట్టిన నక్కల గండి జలాశయంలో భూములు, ఇల్లు కోల్పోయిన వారికి ఆర్ అండ్ ప్యాకేజ్ కింద నష్టపరిహారం చెల్లించాలని మంత్రులను కోరారు. అలాగే అక్కారం గ్రామ శివారులోని అచ్చంపేట దేవరకొండ రోడ్డులో ఐలవలు వంతెన నిర్మాణం, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా డిస్ట్రిబ్యూటర్-1 డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా అక్కారం, ఘణపురం, మన్నెవారి పల్లి గ్రామాలతో పాటు 15 తాండాలకు సాగునీరు అందించేందుకు తగు నిర్ణయాలు తీసుకోవాలి. , ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టులు, రోడ్లు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. వాటికి త్వరగా నిధులు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేల బృందం పాల్గొన్నారు.



## ఘనంగా మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు

◆ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్ధం నరసింహ యాదవ్, బిఆర్ఎస్ నేతలు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ సెప్టెంబర్ 19:** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని మిలాద్ ఉన్ నబి పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీలలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలకు ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. ఆయన చేసిన బోధనలను గుర్తు చేసుకుంటూ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్‌లోని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతమైన వాతావరణంలో జరుపు కునేలా ఎక్కడికక్కడ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, కార్యక్రమాలను సజావుగా తాగేటట్లు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు కర్రే జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్ భాయ్, ఇర్ఫాన్ బాయ్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, ముస్లిం మేకలు బబ్లు బాయ్, సామ్సన్ బాయ్, అబ్బు బాయ్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.











# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

- ఆర్ రవిచంద్రన్
- వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ విఎన్ డైమండ్ స్టార్ కేసిజియఫ్ అధ్యక్షులు

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 20**

పట్టణ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులో గల చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ కేసీజీఫ్ ఆధ్వర్యంలో సిల్వర్ స్టార్ అన్నపూర్ణ వాసవి క్లబ్ అధ్యక్షులు మచ్చ సురేష్ అధ్యక్షతన శుక్రవారం ఆర్యవైశ్యుల సమావేశం జరిగింది. తొలిసారి పట్టణానికి విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్ రవిచంద్రన్ కు సిల్వర్ స్టార్ అన్నపూర్ణ వాసవి క్లబ్ , టీచర్స్ క్లబ్, వనిత క్లబ్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు శాలువాతో సత్కరించి స్వాగతించారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్ రవిచంద్రన్, డిస్ట్రిక్ట్ గవర్నర్ గంప సాంబమూర్తి, డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి వడియాల నూతన్ కుమార్, కోశాధికారి నాగభూషణంలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వాసవి మాత శ్లోకాన్ని పఠించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రవిచంద్రన్ మాట్లాడుతూ వాసవి క్లబ్ 17 కమిటీలను వేసి విస్తృతస్థాయిలో సేవలందించి అవసరార్థులను ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా ఆర్యవైశ్యులు ప్రజల సేవ కోసం కృషి చేస్తారని సేవా గుణం వారి బ్లడ్ లోనే ఉందని అన్నారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాల పరిధిని మరింత విస్తృతం చేసి ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు.. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యా కమిటీ పనిచేస్తుందని వారందరూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం పట్టణ పరిధిలోని బీసీ తండా కీర్తిశేషులు నాళ్ళ హరీష్ జ్ఞాపకార్థం దాతలు నాళ్ళ కృష్ణమూర్తి వెంకటలక్ష్మి, నాళ్ల ప్రశాంత్ ప్రియాంక దంపతుల సహకారంతో వాసవి క్లబ్ సిల్వర్ కేసీజీఫ్ అన్నపూర్ణ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో 1,20,000 తో నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. అనంతరం బీసీ తండాకు చెందిన 20 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ట్రై బెల్టు నోట్ పుస్తకాలు, సాయి మల్టీ హాస్పిటల్ లో, యతి రాజారావు పార్క్, ఎస్సీ కాలనీ పాఠశాలలో పది బెంచీల వితరణ పంపిణీ చేశారు. పట్టణ పరిధిలోని అవుతాపురం పాఠశాలలో 150 మంది విద్యార్థులకు 75 వేల రూపాయల విలువగల ప్యాడ్స్, కంపాక్స్ లు, నోట్ బుక్స్ లు పంపిణీ చేశారు. అనంతరం వి ఎన్ గోల్డెన్ కెసిజిఎఫ్ రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, వి ఎన్ గోల్డెన్ కే సి జి ఎఫ్ అధ్యక్షులు మచ్చ సురేష్, టీచర్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ సోమయ్యలు మాట్లాడుతూ వాసవి క్లబ్ పరిధిలో ఉన్న వివిధ సంఘాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఎవరి పుట్టినరోజు, ఎవరి వివాహ వేడుక రోజు వచ్చిన సందర్భంగా ఆరోజు అవసరార్థులను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా గోశాలలో ఉన్న గోవులకు చలకపిండి, గోదాన, గో గ్రాసం వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని, సేవా అనేది వైశ్యుల బ్లడ్ లోనే ఉందని వారు సంయుక్తంగా మాట్లాడారు. అంతేకాకుండా మా సేవల పరిధిని విస్తరించేందుకు సహాయ సహకారాలు అందించి గ్రాంటును కూడా మంజూరు చేయాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వి ఎన్ డైమండ్ కెసిజిఎఫ్ రవిచంద్రన్ ను కోరారు. అనంతరం మరి కొంతమంది అతిథులైన డిస్ట్రిక్ట్ గవర్నర్ గంప సాంబమూర్తి, డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి వడియాల నూతన్ కుమార్, కోశాధికారి నాగభూషణం జి సత్యనారాయణ, వి కిషోర్ లను సిల్వర్ స్టార్ అన్నపూర్ణ వాసవి క్లబ్, టీచర్స్ క్లబ్, వనిత క్లబ్, చత్రపతి యూత్ ల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవిచంద్రన్, గంప సాంబమూర్తి ఒడియాల నూతన్ కుమార్ తదితరులు 2,50,000 విలువగల సేవా కార్యక్రమాలు చేపట్టినందుకుగాను గత ఏడాది నుంచి వారు చేస్తున్న సేవలకు రీజియన్ చైర్మన్ పొద్దుటూరు గౌరీ శంకర్, టీచర్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ సోమయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు మచ్చ సురేష్, జోన్ చైర్మన్ మంచినీళ్ల నవీన్ కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోపారపు రామ ఉపేందర్, సామ రామ్మూర్తి, పట్టణ వ్యాపార ప్రముఖులు గోపారపు నాగేశ్వరరావు , తదితర వ్యాపార ప్రముఖులతో పాటు వనిత క్లబ్ అధ్యక్షురాలు దారం గాయత్రి చత్రపతి యూత్ అధ్యక్షులు సాయి తేజ లను గోల్డ్ కాయిన్ అందించి శాలువాతో సత్కరించి వారు చేస్తున్న సేవలకు గాను వారిని పరోక్షంగా సహకరిస్తున్న వ్యాపార ప్రముఖులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి యూత్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు అఖిల్ నిఖిల్ రాంబాబు, వాసవి క్లబ్ టీచర్స్ క్లబ్ సభ్యులు బిజ్జాల వెంకటరమణ, సిహెచ్ రాము, చిదురాల రవి, రేగూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## గత ప్రభుత్వంలో అప్పై చేసుకున్న వారికి చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే మాధవరం..

**ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 20:**

అర్హులైన 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, బాలనగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెక్కులను అందజేశారు. శుక్రవారం బాలనగర్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, బాలనగర్, ఫతేనగర్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్లుతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులను అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కేసీఆర్ ప్రారంభించారని తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ము ద్దం నరసింహా యాదవ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో అర్హులైన 21 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యేతో కలిసి పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, ఇర్ఫాన్ బాయ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పోచయ్య, రాజు, చందు యాదవ్, శివ, అరుణ్, మహేష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# బిజెపి సభ్యత్వం తీసుకోండి

- ప్రభుత్వ పథకాలు అందుకోండి
- బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వం పొంది కేంద్ర ప్రభుత్వ పథకాలను అందుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము పిలుపునిచ్చారు. శుక్రవారం 33వ వార్డులో మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ మాజీ సర్పంచ్ దేవేందర్ నాయుడు మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కల్పన జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత జ్ఞానేశ్వర్ లు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ 8800002024 నంబర్ కు మిస్ డు కాల్ చేస్తే మెసేజ్ వస్తుందని లింకు ఓపెన్ చేయగానే బయోడేటా అప్లోడ్ చేయాలని సూచించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సభ్యత్వం చేసినవారికి కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు ఇన్సూరెన్స్ వర్తిస్తాయని చెప్పారు. దేశవ్యాప్తంగా 18 కులాల వారికి కుల వృత్తులకు పీఎం విశ్వకర్మ వంటి పథకాలను అమలు చేశామని వనపర్తి లో నాలుగువేల కుటుంబాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. నమోదు చేసుకున్న వారికి శిక్షణ ఇచ్చి వారి అకౌంట్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# జాతీయ కరాటే పోటీల్లో సత్తా చూపుతున్న బుడుతడు

**తొర్రూర్, (నేటి ఫోకస్న్యూస్)-సెప్టెంబర్ 20:**

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండల వాసి సత్తా చాటాడు. తాజాగా వరంగల్ లో తొమ్మిదవ జాతీయస్థాయి షోటో కాన్ కరాటే ఛాంపియన్షిప్ - 2024 పోటీలు జరిగాయి. మండలానికి చెందిన ఆకుతోట కార్తికేయ ఈ పోటీల్లో ఆరెంజ్ బెల్ట్ కట్ ఆఫ్ విభాగంలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగే కరాటే పోటీల్లో పాల్గొనీ మళ్లీ గోల్డ్ మెడల్ సాధిస్తాడని అతని కోచ్ యాకూబ్ పాష తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, కోచ్ యాకూబ్ పాషను నిర్వాహకులు అభినందించా రు.ఈ సందర్భంగా తండ్రి ఆకుతోట సంతోష్ బాబు మాట్లాడుతూ..చిన్నతనంలోనే పిల్లలకు కరాటేలో కోచింగ్ ఇవ్వడంతో ఆత్మరక్షణకు కరాటే విద్య దోహదపడుతుందని, పాఠశాల స్థాయి నుంచే కరాటే పై శిక్షణ అవసరమని నిర్వాహకులు తెలిపారు.

